# మండల రిసోర్స్ గ్రూపు సభ్యులు - ఆదర్శ పాఠశాలలు

అందుబాటు, నమోదు, నిలకడ, గుణాత్మక విద్య అనే నాలుగు లక్ష్యాలు సాధించుటకు గతంలో జిల్లా ప్రాథమిక విద్యా పథకం (DPEP), సర్వశిక్షా అభియాన్ (ఎస్.ఎస్.ఎ) కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. పై నాలుగు లక్ష్యాలలో "అందుబాటు" పూర్తి స్థాయిలో సాధించడం జరిగింది. నమోదు కూడా లక్ష్యాన్ని చేరుకునే స్థాయిలో గణనీయంగా పెరిగింది. ఈ రెండు అంశాలు పిల్లలు బడిలో చేరక ముందు సంబంధించిన అంశాలు. బడిలో చేరిన తర్వాత నిలకడ, గుణాత్మక విద్యను సాధించే బాధ్యతను పాఠశాల స్వీకరించాలి. ప్రస్తుతం నిలకడ సాధనలో ప్రగతి సాధిస్తున్ననూ, నాణ్యమైన విద్యా సాధన ఆశించిన స్థాయిలో లేదు.

అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రితో, సరైన బోధనా వ్యూహాలతో, ఎప్పటికప్పుడు అధునాతన అంశాలను బోధనాభ్యసనలో వినియోగించడం ద్వారా విద్యలో గుణాత్మకతను సాధించవచ్చు. ఆ మార్గంలో కృషి చేస్తున్న వారిలోమండలానికి ముగ్గురు ఉపాధ్యాయులను మండల రిసోర్స్ గ్రూపు సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది.

మండల రిసోర్స్ గ్రూపు సభ్యులు తమ పాఠశాలలను మరింత ప్రగతిదాయకంగా తీర్చిదిద్ది తమ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా రూపొందించాలి. యం.ఆర్.జి సభ్యులు ఒక అకడమిక్ గ్రూపుగా ఉండి ఇతర పాఠశాలలు కూడా ఆదర్శవంతంగా రూపొందడంలో బాగస్వాములు కావాలి.

## మండల రిసోర్స్ గ్రూపు సభ్యుల ప్రాధాన్యత అంశాలు

మండల రిసోర్స్ గ్రూపు సభ్యులు కింది ప్రాధాన్యత అంశాలు నిర్వహించవలసి ఉంటుంది.

**విద్యా సంబంధ అంశాలలో మార్గదర్శకత్వం చేయడం, విషయనిపుణులుగా వ్యవహరించడం.**

- ❖ ఉపాధ్యాయులకు నిర్వహించే వివిధ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలలో విషయనిపుణులుగా వ్యవహరి ంచడం.
- ❖ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో విద్యాసంబంధ చర్చనీయాంశాలను తోటి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం.
- ❖ సెమినార్లు, చర్చలవంటి కార్యక్రమాలలో విద్యాసంబంధ అంశాలను చర్చింపజేయడం.
- ❖ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొని విద్యాసంబంధ / గుణాత్మక విద్యా - సంబంధ అంశాలను వివరించడం.
- ❖ 1, 3 శనివారాలలో నిర్వహించే ఉపాధ్యాయ సమీక్షా సమావేశాలలో పాల్గొని విద్యార్థుల ప్రగతికి అవసరమైన సూచనలు చేయడం.

**ఆదర్శపాఠశాలల లక్షణాలు**

- ❖ తరగతి / పాఠశాల "విజన్" కలిగి ఉండి అందుకు తగిన ప్రణాళిక (School Development Plan SDP) రూపొందించుకొని, అమలు చేయడం, వనరులను సమీకరించుకోవడం, అందరిని భాగస్వాములుగా చేయడం. (Self Plan – Self implementaton)
- ❖ వివిధ సబ్జెక్టుల విషయ స్వభావం, బోధనా లక్ష్యాల కనుగుణంగా తగిన బోధనాభ్యసన ప్రక్రియలు, బోధనా వ్యూహాలు పిల్లల స్థాయికి, సామర్థ్యాల సాధనకు అనుగుణంగా తరగతి గది ప్రక్రియలలో సృజనాత్మకంగా అమలు చేయడం. (Innovative Teaching Learning Methods)
- ❖ గుణాత్మక విద్యను ప్రభావితం చేసే, బలపరిచే పాఠశాల మరియు వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం. (Related Acitvities)

- ❖ పాఠశాలకు సహకరించే వివిధ వ్యవస్థలతో అనుసంధానించబడి వాటి సహకారంతో గుణాత్మక విద్యా సాధనకు కృషి చేస్తూ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దడం.

## ఆదర్శ పాఠశాలల రూపకల్పన - యం.ఆర్.జి సభ్యుల పాత్ర

- ❖ ఆదర్శ పాఠశాలలను రూపొందించడంలో యం.ఆర్.జిలు ప్రధానపాత్ర పోషించాలి. తమ తరగతులను, ఆ తర్వాత పాఠశాలను, తదుపరి స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయిలో అన్ని పాఠశాలలు కూడా ఆదర్శ పాఠశాలలుగా రూపొందించుటకు కృషి చేయాలి. తాము చేసే కృషికి తోటి ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల సహకారం తీసుకోవాలి. వారు కూడా ఉపదేశకత్వం (Mentoring), తర్ఫీదు (Coaching) వంటి వాటి ద్వారా వారిని కూడా ప్రోత్సహించి ఆదర్శ పాఠశాలల రూపలక్పనలో భాగస్వామ్యులుగా చేయాలి.
- ❖ యం.ఆర్.జి సభ్యులు తాము బాధ్యత వహించే తరగతులకు చెందిన అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు 80 శాతం పైగా A+/A స్థాయిని సాధించాలి. ఇందుకు హాజరుపై కూడా దృష్టి సారించాలి. (ఈ విషయం External Agency ద్వారా నిర్ధారించబడాలి).
- ❖ ప్రగతి సాధనలో వివిధ సబ్జెక్టులలో స్థాయి అంతరాన్ని తగ్గించేందుకు కృషి చేయాలి.
- ❖ విద్యాసంబంధమైన నూతనాంశాలను అధ్యయనం చేసి, అమలు చేసి 1, 3 శనివారాలలో నిర్వహించే సమీక్షా సమావేశాలలో, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో, మండల, జిల్లా స్థాయి శిక్షణలలో, సెమినార్లు, చర్చలలో పాల్గొని ఇతరులకు అవగాహన కల్పించాలి.
- ❖ బాధ్యత వహించే తరగతి / పాఠశాలకు సంబంధించి వివిధ కాల వ్యవధులలో వివిధ అంశాలలో (హాజరు, నాణ్యత, వనరుల సమీకరణ...) లక్ష్యాలను నిర్దేశించుకొని పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో (School Development Plan) చేర్చుకొని లక్ష్యాల సాధనకు అవసరమైన విజన్ రూపొందించుకొని అమలు చేయాలి.
- ❖ తాము బాధ్యత వహించే తరగతిని అభివృద్ధి చేయడం ద్వారా అందరికీ "నమూనా" (మోడల్)గా నిలవాలి.

❖ ప్రస్తుతం A+/A గ్రేడు స్థాయి సాధన దిశలో కృషి జరుగుతున్నను Relative Progress (ఎంత మంది విద్యార్థులు కనీస స్థాయి నుండి ప్రస్తుత స్థాయిని సాధించడం అనేది అత్యంత ముఖ్యమైనది. ఇందుకు రూపొందించుకున్న ప్రణాళిక, అమలు చేసిన విధానాలు కూడా అతి ముఖ్యమైనవి.

❖ తరగతి గది వాతావరణం, నిర్వహణ, ఉపాధ్యాయ సంసిద్ధత వంటి గుణాత్మక విద్యను ప్రభావితం చేసే అంశాలను తరగతి గది ప్రక్రియలలో సమ్మిళిత విధానంలో నిర్వహించాలి.

❖ తాము బోధించబోయే అంశానికి సంబంధించి ప్రణాళిక తయారు చేసుకొని, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని రూపొందించుకొని, రిఫరెన్స్ పుస్తకాలను చదివి పాఠ్యాంశానికి అనువైన వనరులను సమకూర్చుకోవాలి.

❖ గుణాత్మక విద్యకు సంబంధించిన సమకాలీన అంశాలకు ప్రాధాన్యతనిచ్చి, సామగ్రి రూపొందించుకొని, సృజనాత్మక అభ్యసన విధానాలను అమలు చేయాలి.

❖ తరగతి / పాఠశాలకు సహకరించే పాఠశాల సముదాయం (School Complex), మండల విద్యా వనరుల కేంద్రం (Mandal Resource Centre), జిల్లా విద్యా శిక్షణా సంస్థ (DIET), NGOs, రాజీవ్ విద్యామిషన్ (RVM) వంటి సంస్థల సహకారాన్ని తీసుకొని గుణాత్మక విద్యను సాధించాలి. తమ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహించాలి.

❖ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాలు, వార్షికోత్సవాలు, వివిధ దినోత్సవాల వంటివి నిర్వహించాలి.

❖ క్షేత్రపరిశీలనలు, ప్రాజెక్టు పనులను నిర్వహిస్తూ స్థానికంగా ఉండే ప్రముఖ వ్యక్తులను, వృత్తుల వారిని, సంస్థలను, స్థలాలను బోధనాభ్యసనలో వినియోగించాలి.

❖ పాఠశాలను నమూనాగా రూపొందించడంలో తల్లిదండ్రులు, సమాజాన్ని భాగస్వాములను చేయాలి.

❖ విజన్ కలిగి ఉండడం, లక్ష్యసాధనకు అందరిని ప్రోత్సహించడం, విలువలను పాటించడం, నమ్మకం కలిగించడం వంటి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని గుణాత్మక విద్యా సాధనలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించాలి.

***ఆదర్శ తరగతి బోధన నిర్వహిస్తూ, పాఠశాలను ఆదర్శంగా నిర్వహించి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా ఉండడమే మండల రిసోర్స్ గ్రూపుసభ్యుల ప్రథమ కర్తవ్యం.***